ఈనాడు జనగామ

ఆదివారం అక్టోబరు 20, 2024

బాలికలు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలి



చిన్నారులతో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి సుచరిత

జనగామ టౌన్, న్యూస్‌టుడే: బాల, బాలికలు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని మంచి స్థానాలకు చేరుకోవాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఇ.సుచరిత సూచించారు. పట్టణంలోని బాలసదనంను ఆమె శనివారం సందర్శించి బాలికలకు అందుతున్న వసతులను పరిశీలించారు. ఆట వస్తువులను బహుకరించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ అధికారి స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల త్యాగాలు మరవద్దు

వరంగల్‌క్రైం, న్యూస్‌టుడే: శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులను ప్రజలు మరవద్దని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్‌డే) పురస్కరించుకొని శనివారం రాత్రి అశోక జంక్షన్ నుంచి పోలీసు అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి కమిషనరేట్‌లోని అమరవీరుల స్తూపం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. నక్సల్స్ చేతుల్లో అసువులు బాసిన అమరుల త్యాగాలు వృథాగా పోవన్నారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం నెలకొందన్నారు. అమరవీరుల వారోత్సవాల సందర్భంగా కమిషనరేట్‌లో ఈ నెల 21 నుంచి 31 వరకు పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డీసీపీలు రవీందర్, అదనపు డీసీపీలు సంజీవ్, సురేశ్‌కుమార్, రవి, ఏసీపీలు మధుసూదన్, దేవేందర్‌రెడ్డి సత్యనారాయణ, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్సైలు, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి సమాహారం... ఓరుగల్లుకు ప్రత్యేకం

ఆదివారం ప్రత్యేకం


రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తర్వాత రెండో పెద్ద నగరం ఓరుగల్లు అన్నింటా అభివృద్ధిలో దూసుకెళ్తోంది. ఇప్పటికే సాగునీటి ప్రాజెక్టులు.. జాతీయ రహదారులు.. ఉపాధి కల్పనకు ఐటీ, వస్త్ర పరిశ్రమలు అందుబాటులోకి వచ్చాయి. పర్యాటకాభివృద్ధి.. థర్మల్ విద్యుత్తు వెలుగులతో వరంగల్ కొత్త శోభను సంతరించుకుంది. రాష్ట్ర స్థాయిలో చెప్పుకోదగిన కీలక ప్రాజెక్టుల పనులు పరుగులు పెడుతున్నాయి. వీటిలో కొన్ని ఓరుగల్లుకే ప్రత్యేకంగా నిలుస్తున్నాయి. వాటి ప్రత్యేకతలపై 'ఈనాడు' ఆదివారం ప్రత్యేక కథనం..

ఈనాడు, మహబూబాబాద్

కాళోజీ కళాక్షేత్రం

ప్రజాకవికి కళాక్షేత్ర నీరాజనం: పలుకుబడుల కవితలతో ప్రజాకవిగా.. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిదాతగా పేరొందిన ఓరుగల్లు బిడ్డ కాళోజీ నారాయణరావు స్మారకార్థం నిర్మించిన కాళోజీ కళాక్షేత్రం ప్రారంభానికి సిద్ధంగా ఉంది. హనుమకొండలోని హయగ్రీవాచారి మైదానంలోని 4.2 ఎకరాల స్థలంలో రూ.95 కోట్ల వ్యయంతో రెండు అంతస్తుల్లో భవనాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. ఈ కళాక్షేత్రం హైదరాబాద్ రవీంద్రభారతి కన్నా పెద్దది. 1,150 మంది కూర్చునేలా భారీ ఆడిటోరియం ఉంది.

– న్యూస్‌టుడే, వరంగల్ సాంస్కృతికం







24/7 గంటల వైద్యం

ఉత్తర తెలంగాణ వాసులకు అత్యంత అధునాతన వైద్యాన్ని 24/7 గంటలు అందించేలా 24 అంతస్తుల్లో ఆసుపత్రి నిర్మిస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న సర్కారు దవాఖానాలన్నింటిలో కన్నా ఇదే పెద్దది. పనులు చివరి దశకు చేరుకున్నాయి. దీని నిర్మాణానికి ప్రభుత్వం రూ. 1200 కోట్లు ఖర్చు చేస్తోంది.

కృత్రిమ జలమార్గాన్ని మోసే వంతెన



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్‌లోని మున్నేరువాగుపై కృత్రిమ జలమార్గాన్ని మోసే అతి పెద్ద వంతెన (అక్విడక్ట్) నిర్మించారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం వద్ద నిర్మిస్తున్న సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను ఖమ్మం జిల్లాలోని పాలేరు జలాశయానికి తరలించేందుకు మహబూబాబాద్ జిల్లా గార్ల, డోర్నకల్ మండలాల్లోని ఎనిమిది గ్రామాల మీదుగా కాలువ నిర్మాణం చేపడుతున్నారు. మధ్యలో డోర్నకల్ ప్రాంతంలో 10 లక్షల క్యూసెక్కుల నీటితో ప్రవహించే మున్నేరువాగు ఉంది. దాంతో ఇంజినీరింగ్ అధికారులు అక్కడ 960 మీటర్ల పొడవుతో అక్విడక్ట్‌ను నిర్మించారు. 73 పిల్లర్లతో 11 మీటర్ల వెడల్పు 5.30 మీటర్ల ఎత్తుతో మధ్యలో మూడు వెంట్స్‌తో నిర్మించారు. దీని ద్వారా 4500 క్యూసెక్కుల నీటిని సరఫరా చేయొచ్చుని.. ఈ అక్విడక్ట్ పై భాగాన ఇరువైపులా ట్రాక్టర్లు, కార్లు, ద్విచక్రవాహనాలు రాకపోకలు సాగించేలా నిర్మించినట్లు ఇంజినీరింగ్ అధికారి రమేశ్‌రెడ్డి తెలిపారు.

– న్యూస్‌టుడే, డోర్నకల్

పులికి స్వాగతం




రాష్ట్రంలో కవ్వాల్, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులున్నాయి. వాటి మాదిరిగానే ఉమ్మడి వరంగల్ జిల్లాలో గోదావరి లోయను ఆనుకుని ఉన్న ఏటూరునాగారం, పాకాల అభయారణ్యాలున్నాయి. గోదావరి అవతలి వైపున మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల పరిధిలోని దట్టమైన అడవుల నుంచి మన ప్రాంతానికి గతంలో పులులు సంచరించాయి. కన్నాయిగూడెం మండలంలోని దేవాదుల పంప్‌హౌజ్ వద్ద గోదావరి కేవలం కిలో మీటరు వెడల్పుతో ప్రవహిస్తుంది. పులులు అటుఇటు సంచరించడానికి ఇది సరైన మార్గం. ప్రస్తుతం భూపాలపల్లి జిల్లా అటవీ మార్గాల ద్వారా రాష్ట్రంలోని సరిహద్దుల్లో ప్రవేశించి ఈ ప్రాంత అడవుల్లోని నిర్జన ప్రదేశాల్లో సంచరిస్తోంది. ఈ నేపథ్యంలో ఏటూరునాగారం, పాకాల అభయారణ్యాలను కలుపుకొని టైగర్ జోన్ ఏర్పాటు చేయాలని అటవీశాఖ నిర్ణయించింది.



– న్యూస్‌టుడే, ఏటూరునాగారం

భూగర్భంలోంచి రైలు



కాజీపేట రైల్వే జంక్షన్ దేశ ఉత్తర, దక్షిణ ప్రాంతాలను కలిపే కీలక కేంద్రం. ఇక్కడ రైళ్ల రద్దీని నివారించడానికి రైల్వే శాఖ వడ్డేపల్లి సమీపంలోని ఉనికిచెర్ల రైల్వేవంతెన వద్ద రూ. 36 కోట్లతో సొరంగం(రేల్ అండర్ రేల్) ను నిర్మించింది. హసన్‌పర్తి రోడ్ రైల్వే స్టేషన్ మీదుగా కాజీపేటకు వస్తుంటే 260 మీటర్ల మేర ఈ భూగర్భ రైలు మార్గం ఉంటుంది. దీంతో విశాఖ నుంచి అరకు, పుణె నుంచి ముంబయి వెళ్తుండగా ఎత్తైన పర్వతాల మీద రైలు టన్నెల్‌లోంచి ప్రయాణం చేసిన అనుభూతిని ప్రయాణికులు పొందుతున్నారు. సొరంగం గుండా కాజీపేట వైపునకు వచ్చే రైలు, దాని పైనుంచి వరంగల్‌వైపు వెళ్లే రైలు ఒకేసారి ప్రయాణం చేయొచ్చు. దీంతో బల్లార్ష నుంచి కాజీపేట వైపునకు వచ్చే రైళ్లకు క్రాసింగ్ సమస్య తీరింది. బల్లార్ష మార్గం నుంచి కాజీపేటకు వచ్చే రైళ్లు మాత్రమే సొరంగం నుంచి వస్తాయి. ఇందులో ప్రయాణం చేయడానికి చాలా మంది ఆసక్తి చూపుతున్నారు.

– న్యూస్‌టుడే, కాజీపేట

తప్పుల తడకగా మెరిట్ జాబితా

ఎంజీఎం ఆసుపత్రి, న్యూస్‌టుడే: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో పల్లె దవాఖానాల్లో వైద్యులతో పాటు స్టాఫ్‌నర్సుల నియామకాల కోసం తయారు చేసిన మెరిట్ జాబితాలో అవకతవకలు చోటుచేసుకోవడంపై జిల్లా పాలనాధికారి డా.సత్యశారద ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పార్లమెంట్ ఎన్నికలకు ముందు జిల్లాలోని పల్లె దవాఖానాల్లో కాంట్రాక్టు పద్ధతిపై వైద్యులు, సుమారు 15 మంది స్టాఫ్‌నర్సుల భర్తీకి ప్రకటన ఇవ్వగా.. వందలాది మంది నిరుద్యోగ అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఎన్నికల కోడ్‌తో ప్రక్రియ వాయిదా పడగా, ఇన్నాళ్లకు మెరిట్ జాబితాను విడుదల చేశారు. శనివారం హనుమకొండలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో డీఎంహెచ్‌ఓ డా.వెంకటరమణ ఆధ్వర్యంలో ముఖాముఖి నిర్వహించారు. అయితే స్టాఫ్‌నర్సుల మెరిట్ జాబితాపై అభ్యర్థులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. డీఎంహెచ్‌వో కార్యాలయంలోని ఓ డాటా ఎంట్రీ ఆపరేటర్ ముందుగానే మెరిట్ జాబితాలోని పేర్లను అభ్యర్థులకు చేరవేశారన్న అభియోగాలు రావడంతో జిల్లా పాలనాధికారి డా.సత్యశారద ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. సదరు ఆపరేటర్‌ను పిలిపించి మందలించడంతో పాటు అప్పటి వరకు జరిగిన ముఖాముఖి రద్దు చేయాలని డీఎంహెచ్‌వోను ఆదేశించారు. మరో జాబితా తయారు చేశాక.. తదుపరి ప్రక్రియ చేపట్టాలన్నారు. దీంతో ముఖాముఖీలు వాయిదా వేస్తున్నట్లు డీఎంహెచ్‌వో డా.వెంకటరమణ ప్రకటించారు. మళ్లీ నిర్వహించే తేదీని త్వరలో తెలియజేస్తామని ఒక ప్రకటనలో తెలిపారు.

ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్


అధికారులకు సూచనలిస్తున్న పాలనాధికారి రిజ్వాన్‌బాషా

జనగామ, న్యూస్‌టుడే: లే ఔట్ నిబంధనల విరుద్ధంగా ఏర్పాటైన ప్లాట్ల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్) ప్రక్రియను పాలనాధికారి రిజ్వాన్ బాషా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. శనివారం స్థానిక 19 వార్డులో మున్సిపల్ ప్రత్యేక బృందంతో కలిసి పరిశీలించారు. ప్రత్యేక యాప్‌ను అనుసరించి పరిశీలన ఎలా చేస్తున్నారో వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, అధికారులు మధు, సురేందర్ ఉన్నారు.

యువకుడి మృతితో పోలీస్‌స్టేషన్ ముట్టడి

సీఐ, ఎస్సైలను సస్పెండ్ చేయాలని ఆందోళన


పాలకుర్తిలో పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న తండావాసులు

పాలకుర్తి, న్యూస్‌టుడే: జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన లకావత్ శ్రీను (23) వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందారు. దీంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పాలకుర్తి మండలం కొండాపురం శివారులోని 500 మంది మేకలతండావాసులు పాలకుర్తి పోలీస్ స్టేషన్‌ను ముట్టడించారు. గిరిజన సంఘాల నేతలతో కలిసి ఆందోళన చేపట్టారు. రోడ్డుపై బైఠాయించి ఎస్సై, సీఐలను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బహుజన కులాల నేతలు, సీపీఎం నాయకులు మద్దతు తెలిపారు. పోలీస్ ఉన్నతాధికారులు అప్రమత్తమై పాలకుర్తిలో పటిష్ఠ బందోబస్తుతో మోహరించారు. డీసీపీ రాజామహేంద్ర నాయక్, ఏసీపీలు శర్మ, పార్థసారథితో పాటు సుమారు 50 మంది పోలీసులు బందోబస్తును పర్యవేక్షించారు. బాధిత కుటుంబ సభ్యులు, బంధువులతో మాట్లాడారు. కలెక్టర్‌తో చరవాణిలో మాట్లాడించి ప్రభుత్వ పరంగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. డీసీపీ మీడియాతో మాట్లాడుతూ.. శ్రీనుపై దాడి చేసిన హుస్సేన్, గణేష్, మంగ్లి, వినోద్, మహేశ్, చిక్లిలను అరెస్టు చేశామని, కేసు నమోదు చేసి విచారణ, దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. దోషులుగా తేలితే శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఎంజీఎం ఆసుపత్రిలో బాధిత కుటుంబసభ్యులను ఓదార్చారు. జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్ ఈ ఘటనపై ఆరా తీశారు. పోలీసుల హామీతో తండావాసులు దహన సంస్కారాలు నిర్వహించేందుకు ఒప్పుకున్నారు.

అసలేం జరిగింది..


లకావత్ శ్రీను (పాతచిత్రం)


ఎంజీఎం ఆసుపత్రి మార్చురీ ఆవరణలో రోదిస్తున్న కుటుంబ సభ్యులు

పాలకుర్తి మండలం మేకల తండాకు చెందిన లకావత్ శ్రీనుకు అదే మండలంలోని నర్సింగాపురం తండాలోని రాధికతో ఆరు నెలల కిందట వివాహమైంది. చిన్నపాటి ఘర్షణతో ఇటీవల భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. కాపురానికి రావాలని శ్రీను వేడుకున్నా రాధిక బంధువులు కలగజేసుకొని శ్రీనుపై దాడికి పాల్పడ్డారు. గర్భవతి అయిన రాధిక ఈ నెల 16న జనగామలోని మాతా శిశు సంక్షరణ కేంద్రానికి తల్లిదండ్రులతో కలిసి చికిత్స కోసం వెళ్లింది. శ్రీను అక్కడికి వెళ్లి కాపురానికి ఎందుకు రావడం లేదని నిలదీశారు. దీంతో వారు జనగామ, పాలకుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు శ్రీనును పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చారు. మూడు రోజుల కిందట రాధిక బంధువులు శ్రీనుపై మరోసారి దాడి చేశారు. దీంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం స్టేషన్‌కు వచ్చి ఎస్సైని కలిశారు. తన పిటిషన్‌ను పోలీసులు పట్టించుకోవడం లేదని మనస్తాపం చెందిన శ్రీను వెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను ఒంటిపై పోసుకుని నిప్పటించుకున్నాడు. చికిత్స పొందుతూ శనివారం వేకువజామున వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో మృతి చెందారు.

బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ


మృతుడు లకావత్ శ్రీను కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

ఎంజీఎం ఆసుపత్రి, న్యూస్‌టుడే: వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన లకావత్ శ్రీను కుటుంబసభ్యులను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పరామర్శించారు. ఈ ఘటన తనను కలచివేసిందన్నారు. సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పోలీసు కమిషనర్‌కు ఫోన్ చేసి మాట్లాడినట్లు చెప్పారు. బాధిత కుటుంబానికి రూ.15 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.

శవపరీక్ష ఆలస్యంపై ఆగ్రహం

లకావత్ శ్రీనుకు శవపరీక్ష నిర్వహించడంలో జరిగిన ఆలస్యంపై పాలకుర్తి మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఎంజీఎంలో మార్చురీలో ఉన్న లకావత్ శ్రీను మృతదేహాన్ని సందర్శించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. శవపరీక్ష ఆలస్యంపై ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.చిలుక మురళితో పాటు ఏసీపీ నందిరాంనాయక్, వర్ధన్నపేట ఏసీపీ నరసయ్య, పాలకుర్తి పోలీసులతో మాట్లాడారు. దీంతో హుటాహుటీన చేసి శవపరీక్ష పూర్తిచేశారు. ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ.. లకావత్ శ్రీను తన భార్య కాపురానికి పంపించాలని పోలీసులను ఆశ్రయిస్తే.. ఇద్దరికి కౌన్సెలింగ్ ఇవ్వాల్సి ఉండగా.. పోలీసులు పట్టించుకోకుండా బాధితుడిని భయభ్రాంతులకు గురిచేశారన్నారు. బాధిత కుటుంబానికి తక్షణం రూ.10 లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.


ఎంజీఎం మార్చురీ వద్ద బాధిత కుటుంబ సభ్యులతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

మృతదేహాన్ని అడ్డుకున్న పోలీసులు

ఎంజీఎం మార్చురీ నుంచి పాలకుర్తికి తీసుకెళ్తున్న లకావత్ శ్రీను మృతదేహాన్ని హంటర్‌రోడ్డు కొంగ్‌వే కూడలిలో పోలీసులు అడ్డుకున్నారు. పాలకుర్తి పోలీస్‌స్టేషన్ ముందు దహన సంస్కారాలు నిర్వహిస్తామని బాధిత కుటుంబ సభ్యులు శవపేటిక సిద్ధం చేసిన విషయం తెలుసుకున్న పోలీసులు.. మృతదేహాన్ని పాలకుర్తి పోలీస్ స్టేషన్ వైపు వెళ్లకుండా అడ్డుకున్నారు. వర్ధన్నపేట మీదుగా స్వగ్రామం మేకల తండాకు తీసుకెళ్లాలని పట్టుబట్టారు. మృతుడి కుటుంబ సభ్యులు, పోలీసులకు మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది. చివరకు మృతదేహాన్ని పోలీసు స్టేషన్ వైపు కాకుండా మృతుడి స్వగ్రామానికి తరలించారు.

ధంసా జలాశయం.. కలేనా?


కాకతీయులు రాతి కట్టడంతో నిర్మించిన ధంసా చెరువు

న్యూస్‌టుడే, జఫర్‌గఢ్ : కాకతీయుల రాజైన ప్రతాప రుద్రుని వద్ద సేనాపతిగా పని చేసిన ధంసుడి వీరత్వానికి చిహ్నంగా తిడుగులో నిర్మించిన 'ధంసా' చెరువును జలాశయంగా మార్చడంలో పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎక్కడా లేని విధంగా కాకతీయులు ఈ చెరువు కట్టను పూర్తిగా రాతితో నిర్మించారు. చెరువులోకి వరద నీళ్లు వచ్చేందుకు ప్రధాన కాల్వలు లేకపోవడంతో కాకతీయులు చిల్పూర్ మండలం నష్కల్ ఆకేరు వాగుపై చెక్‌డ్యాంను ఆనాడే నిర్మించారు. అక్కడి నుంచి ధంసా చెరువు వరకు నీళ్లు రావడానికి దాదాపు 15 కిలోమీటర్ల దూరం వరకు వరద కాల్వ నిర్మించారు. దశాబ్దాలుగా కాల్వ పూడికతో నిండిపోవడంతో చెరువు నిండక రైతులు ఏటా నష్టపోతున్నారు. పొలాలు బీడుగా మారిపోతున్నాయి. చెరువు కింద 500 ఎకరాల ఆయకట్టు ఉంది. ఏనాడు సరిపడా నీళ్లు చెరువులోకి వచ్చిన దాఖలాలు లేవు. ధంసా చెరువును జలాశయంగా మార్చితే దాదాపు 5 వేల ఎకరాల వరకు సాగు నీరు అందించవచ్చని నీటిపారుదల శాఖ అధికారులు అంచనాలు వేశారు. వర్ధన్నపేట, జఫర్‌గఢ్, ఐనవోలు మండలాల రైతులకు మేలు జరుగుతుంది. 1994లో తొలిసారిగా స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి తన ఎన్నికల ప్రచారంలో ప్రధాన ఎజెండాగా 'ధంసా చెరువు'ను జలాశయంగా మార్చుతానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన భారీ నీటి పారుదల శాఖ మంత్రిగా పనిచేసినా జలాశయం కార్యరూపం దాల్చలేదు. ఏళ్లతరబడి రైతులకు ఎదురుచూపులే మిగులుతున్నాయి.


ముళ్ల పొదలతో కప్పేసిన వరద కాల్వ

నిరంతరం నీళ్లు అందేలా కృషి

- కడియం శ్రీహరి, ఎమ్మెల్యే

ధంసా చెరువును అభివృద్ధి చేసేందుకు చిత్తశుద్ధితో పని చేస్తున్నాను. చెరువులో 365 రోజుల పాటు నీళ్లు ఉండేలా ఉప్పుగల్లు జలాశయం నుంచి నష్కల్ వరద కాల్వ ద్వారా నీళ్లు అందించే ఏర్పాట్లు చేస్తున్నాం.. వరద కాల్వ మరమ్మతు చేస్తాం. రైతులకు ఇచ్చిన హామీని అమలు చేస్తాను. నేను మంత్రిగా పనిచేసిన కాలంలో రూ.కోటి నిధులతో వరద కాల్వ మరమ్మతు చేయించాను.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు ప్రారంభం


జ్యోతి వెలిగించి పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, పాలనాధికారి డా.సత్యశారద

వరంగల్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ 2024-25 బాలికల క్రీడా పోటీలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా పాలనాధికారి డా. సత్యశారద శనివారం ప్రారంభించారు. వరంగల్ రెడ్డి పాలెంలోని ఇన్ఫాంట్ జీసస్ కాన్వెంట్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తున్నదన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో 2శాతం క్రీడల కోటా కింద రిజర్వేషన్ అమలు చేస్తున్నామన్నారు. అనంతరం సాఫ్ట్‌బాల్ ఆడి.. క్రీడాకారులను ఉత్సాహపరిచారు. జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ.. క్రీడలతో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారు. వరంగల్ సాఫ్ట్‌బాల్ సంఘం కార్యదర్శి పూజారి అశోక్‌బాబు, రాష్ట్ర ఒలింపిక్ సంఘం అబ్జర్వర్ ఎండీ అజీజ్‌ఖాన్, కార్యదర్శి కైలాష్ యాదవ్, డీవైఎస్‌వో సత్యవాణి, పాఠశాల ప్రిన్సిపల్ మరియమ్మ వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అవివాహితులకు సువర్ణావకాశం

● నేడు అన్ని కులాల వధూవరులకు 'ఈనాడు' పెళ్లిపందిరి.నెట్ ఉచిత నమోదు కార్యక్రమం



జనగామ, న్యూస్‌టుడే: తెలుగింటి వివాహ పరిచయాల ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు' పెళ్లిపందిరి.నెట్ అన్ని కులాల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. జనగామలోని శ్రీ సన్నకేశవ స్వామి దేవాలయ వేదికగా ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు ఆదివారం (అక్టోబరు 20) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా నమోదు చేసుకోవచ్చు. ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలిచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు దిగి వాటిని పేర్కొన్న వాట్సాప్ ఫోన్ నెంబరుకు పంపవచ్చు. మరిన్ని వివరాలకు 8374445190, 8008002165 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చు.

అందరి సహకారంతో కేయూ అభివృద్ధికి కృషి


ఉప కులపతిగా బాధ్యతలు స్వీకరిస్తున్న ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి

విద్యారణ్యపురి, న్యూస్‌టుడే: అందరి సహకారంతో కాకతీయ విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేసుకుందామని నూతన ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాప్‌రెడ్డి అన్నారు. 15వ ఉపకులపతిగా నియమితులైన ఆయన శనివారం యూనివర్సిటీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడారు. పాలక మండలి సభ్యులు బి.రమ, సుదర్శన్, సుకుమారి, నవీన్, రాజు, సురేశ్, దూర విద్య సంచాలకులు ఆచార్య వి.రామచంద్రం, పలువురు డీన్‌లు, ప్రిన్సిపాళ్లు, వివిధ విభాగాల అధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థి సంఘాల నాయకులు ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

సింగరేణిలో మేనేజ్‌మెంట్ ట్రైనీగా ఎంపిక

● తమ్ముడి స్ఫూర్తితో ఉద్యోగసాధన


ఉదయ్ కుమార్

రఘునాథపల్లి, న్యూస్‌టుడే: రఘునాథపల్లికి చెందిన ఉదయ్ కుమార్ సింగరేణిలో మేనేజ్‌మెంట్ ట్రైనీ(పర్సనల్) ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఆయన తమ్ముడు ప్రణయ్ కుమార్ గత ఏడాది సివిల్స్ సాధించి ఐపీఎస్ ప్రస్తుతం శిక్షణ పొందుతున్నారు. తమ్ముడి స్ఫూర్తితో అన్న సింగరేణిలో ఉద్యోగం సాధించడంతో పలువురు ప్రశంసిస్తున్నారు. ఉదయ్ కుమార్ ఎంబీఏ వరకు చదివారు. సింగరేణిలో ఈ ఏడాది జులై 21న నిర్వహించిన మేనేజ్‌మెంట్ ట్రైనీ ఉద్యోగ పరీక్షలకు హాజరయ్యారు. ఈ నెల 18న ఫలితాలు రాగా ఉద్యోగానికి ఎంపికయ్యారు. కటిక పేదరికాన్ని అనుభవిస్తూ పిల్లలను చదివించడుకు హైదరాబాద్‌కు వలస వెళ్లిన వారి తల్లిదండ్రులు ప్రభాకర్, లక్ష్మి ఆనందంలో మునిగారు. వారు 'న్యూస్‌టుడే' తో మాట్లాడుతూ ప్రేమ వివాహం చేసుకున్న తాము కుటుంబ సభ్యుల బహిష్కారానికి గురై.. బతుకు జీవుడా అంటూ వెళ్లి తోచిన పనులు చేసి పిల్లలను చదివించి కష్టపడ్డామని చెప్పారు. మరో కుమారుడు ప్రద్యుమ్నకుమార్ ఎల్ఎల్‌బీ చదువుతున్నారు, కూతురు మౌనప్రియ పీజీ పూర్తి చేసిందని తెలిపారు. వారు కూడా ఉన్నతోద్యోగాలు సాధించే దిశగా శ్రమిస్తున్నారని తెలిపారు. తమ కష్టాన్ని చూసిన ముగ్గురు కుమారులు, కూతురు శ్రమించి ఒక్కొక్కరుగా ప్రయోజకులు అవుతుండడంతో తమ జీవితం ధన్యమవుతోందని వివరించారు.

చికెన్ ధరలు
(కిలో/ రూపాయలలో)

వెన్‌కాబ్	
ఫాం:	120
రిటైల్:	142
డ్రెస్:	206
స్కిన్‌లెస్:	234

BIG SALE Advt. Special

ఆ పాఠశాలకు నలుగురు ఉపాధ్యాయుల సర్దుబాటు


ప్రధానోపాధ్యాయురాలితో విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకుంటున్న డీఈవో డి.వాసంతి

ఈనాడు కథనానికి స్పందన

భీమదేవరపల్లి, న్యూస్‌టుడే: హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు విద్యాశాఖ అధికారులు నలుగురు ఉపాధ్యాయులను డిప్యుటేషన్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేక పోవడంతో '526 మంది విద్యార్థులకు.. ముగ్గురే ప్రభుత్వ ఉపాధ్యాయులు' శీర్షికన శనివారం 'ఈనాడు'లో ప్రచురించిన కథనానికి రాష్ట్ర విద్యాశాఖ అధికారులు స్పందించారు. వారి ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా విద్యాశాఖాధికారి డి.వాసంతి పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల వివరాలను ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు రజితను అడిగి తెలుసుకున్నారు. నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీలో 181 మంది, 1 నుంచి 5వ తరగతి వరకు 345 మంది విద్యార్థులు ఉన్నట్లు చెప్పడంతో మండలంలో తక్కువ విద్యార్థులు ఉన్న పాఠశాలల నుంచి నలుగురు ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

Tippers for Sale. 2015 & 2018 & 2023 also. RMC Plant, 3 Transit Mixers. Call/ WhatsApp: 8008344544.

BUSINESS SERVICES

మా ఇంటి వంట మీ ఇంట ప్రతీరోజు బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్ మీ ఇంటికి సప్లై చేయబడును. ఒక్కరికి నెలకి కేవలం 6000/- మాత్రమే డెలవరీ ఉచితం. Ph.No. 8143206429.

WANTED DEALERS/AGENTS

Mahendra Detergent Liquid 1) Dish Wash 2) Floor Cleaner 3) Toilet Cleaner (Best Quality) జిల్లాల వారిగా డీలర్స్ కావలెను. ✆ 8142182814.

BUSINESS OFFER

Need Partners and Freelance Executives to promote the courses of Prestigious Edutech Company. Pls Mail ur Details/ Resume to hnkhub@gmail.com.

FOR SALE

HNK ఏకశిలాపార్క్‌కు దగ్గరలో Prime లొకేషన్‌లో Modern Food Court స్టాల్స్ & ఫర్నీచర్‌తో సహా మంచి రన్నింగ్ కండీషన్ గల Food Court అమ్మబడును/ లీజుకు ఇవ్వబడును. సంప్ర: 9949553514.

BUILDING CONSTRUCTION

WATER PROOFING

రూఫ్ స్లాబ్, సైడ్ వాల్స్, ట్యాంక్స్, బాత్రూమ్స్, బిల్డింగ్ లీకేజీ సమస్యలను కెమికల్స్‌తో టెక్నికల్‌గా 10 సం॥ గ్యారెంటీతో బాగు చేయబడును. Ph: 9391324850.

EDUCATION

DISTANCE EDUCATION

రెగ్యులర్ & డిస్టెన్స్ గైడెన్స్: డిగ్రీ, PG, B.Tech, డిప్లొమా, D & B-ఫార్మసీ, D.Ed, B.Ed, B.P.Ed, MBA, MCA, B.Sc(Agri), B.Sc(నర్సింగ్), GNM. Ph: 8866977112, 339

FINANCIAL SERVICES

TVS క్రెడిట్ సర్వీసెస్ లి.లో యూజ్‌డ్ కార్స్, రిఫైనాన్స్ & బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్ లోన్స్ అతి తక్కువ వడ్డీ రేటులో ఇవ్వబడును. అతి తక్కువ డాక్యుమెంటేషన్. సెల్: 91001 11717, 91009 88506.

HEALTH & CARE

HOMEOPATHY

అంజనా హోమియో క్లినిక్ డా॥ పాపుశెట్టి శ్రీధర్. హోమియో ఫిజిషియన్ న్యూబస్టాండ్, బాలసముద్రం రోడ్, ఫైర్ స్టేషన్ ఎదురుగా హన్మకొండ. సంప్రదించండి: 9959638214.

PERSONAL CLASSIFIEDS

LOST

సర్టిఫికెట్ పోయినది
నేను అనగా గంపల్లాపల్లి ఉదయ్ తేజ, S/o. గంపల్లాపల్లి మల్లయ్య, నివాసం: 23-6-129/39, దుర్గాదేవి కాలనీ, హంటర్ రోడ్, హనుమకొండ, తేది: 15-10-2024 రోజున మా నివాసం శ్యామ్‌పేట నుంచి హనుమకొండలో నేను చదివే మాస్టర్జీ డిగ్రీ కళాశాల వెళ్లే క్రమంలో నారాయణ జూ. కళాశాలలో పొందిన T.C (Vide No. 921) పడిపోయినది. కావున ఎవరికైనా లభిస్తే నాకు అందజేయగలరు.
Cell No: 7386835676

PEOPLE CARE

స్టార్ హోంకేర్ నందు ఇంటి పనిచేయుటకు, వృద్ధులను, పేషంట్లను, చిన్నపిల్లలను 12 గం॥ 24 గం॥లు చూసుకొనుటకు మీ ఇంటికే కేర్ టేకర్స్ పంపించబడును. సంప్ర॥ 9100116067, 9059016067.

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (TG No-1) Hyd వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి/ వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 9160691122, 9515104450.

త్రినేత్ర హోంకేర్: వృద్ధులను, పేషంట్లను, చంటి పిల్లలను, వంట / ఇంటిపని 24 గంటలు చూసుకోవడానికి మీ ఇంటి వద్దకే కేర్‌టేకర్స్‌ని పంపబడును. హైదరాబాద్. ✆ 73968 57799, 73967 53377.

ఒమేగా హోంకేర్ వంట / ఇంటిపని, వృద్ధులను, పేషెంట్లని, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటి వద్దకే కేర్‌టేకర్స్‌ని పంపబడును. హైదరాబాద్. ✆ 89776 39664, 89776 39665.

REAL ESTATE

క్లియర్ టైటిల్ ఉండి (1st డాక్యుమెంట్) కిరికిరి ఉన్న ప్లాట్లు ఇల్లు & వ్యవసాయ భూములు అమ్మబడును, కొనబడును. రాజరాజేశ్వరి కన్సల్టెన్సీ. Cont: KUC X రోడ్, HNK. 9959168453.

వరంగల్ నుండి హనుమకొండ మెయిన్ రోడ్‌లో సెంట్రల్ జైల్ ఎదురుగా 1000 గజాల G+4 6 లక్షల కిరాయి వస్తున్న కమర్షియల్ Complex అమ్మబడును. Call: 8074589441.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్ ఇన్నర్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజ, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని, ప్లాట్లు అమ్మదలచినవారు సంప్రదించండి. ✆ 93999 55545.

FLAT FOR SALE

Ready to move 2BHK 835 & 935 Sft Flats. Peerzadiguda near Boduppal Hyd. Beside Ushodaya Super Market. Posh locality. Ph: 9912211755, 8247452676.

2 BHK & 3 BHK Flats for Sale. SRI Avenue, Behind J.S.M. Public School, Hunter Road, Hanamkonda. ✆ 9849455000.

Flat for Sale Fully Furnished Flat 1105 Sft for Sale at Venkata Padmavathi Apartment, Shivanagar, Warangal. 9885013564.

HOUSE FOR SALE

Hanumakonda, Gopalpur Indp. House E/F, G+2+ Pent House, 354 Sq.Yd. Sale, G.F. Parking, 8-2BHK & 2- 1BHK Portions, Rental 51K, Area 10,000 Sft, Scope- Construct another 2Flrs. of 3000 Sq.Ft each, Lift Provision. 7799067879/ 9949529296.

G+1, Each Floor 2600 Sft గల కమర్షియల్ భవనం అమ్మబడును. సంప్ర॥ రాజీవ్‌రు, ఇండేన్ Gas ప్రక్కన, పరకాల-హుజూరాబాద్ మేన్‌రోడ్, కమలాపూర్ # 9618800645, 9701348081.

హనుమకొండలో 260 గజాలు (G+2) N/F (ప్రతి ఫ్లోర్ 1900 Sft) ఇంటీరియర్ గల ఇల్లు కార్ పార్కింగ్, లిఫ్ట్ సౌకర్యంతో అమ్మబడును. ధర: 2.2 Cr. Cont: 8712376150.

న్యూవిల్లా హన్మకొండ హంటర్ రోడ్ శ్రీరామ హిల్స్‌లోని గేటెడ్ కమ్యూనిటీలో 150 చ॥గ॥లో నిర్మించిన 2767 Sft. @ 6,000/- per S.Ft. N/F తో విల్లా అమ్మబడును. Ready to Occupy. అదాలత్ నుండి 5 ని॥లో Drive చేరవచ్చు. Cont: 8121577958.

కాకతీయ యూనివర్సిటీ రోడ్, హనుమాన్‌నగర్‌లో రిలయన్స్ స్మార్ట్‌కి దగ్గరలో నెలకు 25K Rents వచ్చే నార్త్ ఈస్ట్ ఫేసింగ్‌లో గల G+1 ఇల్లు (221 Sq.Yds) అమ్మబడును. ✆ 8985947319.

Independent House for sale/ Lease in Balasamudram, Opp: Hayagreevachary compound close to Main Road G+1 North East facing 333 Sq.yds. Four 2 Bed Room portions. ✆ 9700568040.

వరంగల్ మట్టెవాడలోని రేకులపల్లివాడలో తూర్పు ముఖముతో గల పాత ఇల్లు 113 Sq.Yards పక్కా రిజిస్ట్రేషన్ గలది అమ్మకము కలదు. సంప్ర॥ 7416839492.

At Postal Cly, Subedari G+1, House is for Sale. 418 Sq.Yrds. Cont: 9676082226.

Ground Shutter 3 Floors House ఇల్లు అమ్మబడును. 1st 2nd Single Bedrooms, 3rd Pent House. Clear Title 60 Yards House No. 15-4-364, Papaiahpet Chaman Wgl. 9849657811.

Kazipet Center: 200 మీటర్ల దూరంలో G+1 Old House, W/F, 120 Sq.yds Pillars గలది, 18,000 Rent వచ్చే ఇల్లు అమ్మబడును. 62 Lakhs Call: From 5 PM. 8919684069.

హన్మకొండ సుబేదారి మెయిన్ రోడ్డులో మంచి కిరాయిలతో ఉన్న G+3 బిల్డింగ్ 355 Sq.Yards గల కమర్షియల్ బిల్డింగ్ అమ్మబడును. 9866071830, 9502267322.

Ku 'X' రోడ్ Dream Land ఫంక్షన్ హాల్ ఎదురుగా అక్షర కాలనీలో 200 చ॥గ॥లో నూతనంగా నిర్మించబడుతున్న G+2 అన్ని వసతులు గల ఇండిపెండెంట్ ఇల్లు అమ్మబడును. సంప్ర॥ 9849007864.

LAND FOR SALE

మడికొండ to 12 kms ఎల్కతుర్తి దామెర గ్రామంలో మేన్‌రోడ్ నుండి 300 మీ॥ లోపు రోడ్ సౌకర్యం గల 6 ఎకరాల భూమి అమ్మబడును. బావి & బోర్ కలదు. ఎకరం 50 లక్షలు. Ph: 9133859922, 9515678212.

మహబూబాబాద్ జి॥, మరిపెడా మం॥, ధర్మారం గ్రా॥లో బ్లాక్ గ్రానేట్ ఎక్స్‌పోర్ట్ క్వాలిటీ క్వారీ గల ఎ॥ 14.20 గుంటల భూమి అమ్మబడును. ✆ 9346503399, 9246203399.

హన్మకొండ Kits College నుండి Mucharla కి వెళ్ళే దారిలో మెయిన్ రోడ్డు నుంచి రెండవ బిట్టు ఒక ఎకరం అగ్రికల్చర్ ల్యాండ్ అమ్మబడును. సంప్ర॥ 9849449418, 9542485495.

PLOT FOR SALE

HUDA Plot Sale @ Vanasthalipuram- Self Finance Cly N/W 173 Sq.Yds. (35x44) 40 Ft. Road (Avl G.Permission for G+2. Ph: 9849433784.

150, 150 Square Yards 2 Plots for Sale with House Permission, Beside SBI, Kareemabad. Contact: 9866962965.

Waddapalli, 710 Sq.Y N/E, 40 ft road, 100 mtrs from Women's Degree College, @ 30,000/- p. Sq.Y, Negotiable. Ph: 9346313920

Kuda approved Residential open plots for sale at near Bluebird college, NH-163 highway, Chinthagattu. Interested buyers please contact us: 9849345186

Rampur Madikonda Plots for Sale. Pre- Launch Sale in KUDA/ GWMC @ 6800/- Sq.Yd. Close to Hyderabad Highway. Direct Owner. ✆ 8309499685.

100 Sq.yds East facing Open plot @ Kumarpally Main Rd. No. 6, Vinayak nagar Nr. Dabbal Hanamkonda for Sale. Cont: 8520001083.

KUC భీమారం (CRPF క్యాంపు) సమీపంలో 467 గజాలు (70X60) 33 Ft రోడ్డు 2 రూములు, 3 కాంపౌండ్ గోడ, బోర్ & పూర్తి LRS పర్మిషన్ గల ప్లాట్ మొత్తంగా లేదా సగభాగం గాని అమ్మబడును. 9849058942.

Plot for sale కేవలం 2లక్షలకు EMI పద్ధతిలో 121 గజాల స్థలం (ములుగు జిల్లాలో)సంప్రదించండి: 7893689941

HNK లోటస్ కాలనీ, యాదవనగర్ పెట్రోల్ పంప్ దగ్గర గల నా 166 Sq.Yds, 172 Sq.Yds, 176 Sq.Yds, West Face ప్లాట్‌లు అమ్మబడును. Contact: 9908585485.

సూర్యాపేట హైవే- జనగామ కలెక్టర్ ఆఫీస్ దగ్గర 200 చ.గ. నార్త్ ఫేస్ కమర్షియల్ ప్లాట్ అమ్మకానికి కలదు. ✆ 9966280762.

Kuda Layout: హసన్‌పర్తి సెంటర్ దగ్గరలో SBI Approved 201 Yds (33X55) East Plots మరియు సూర్యకుటీర్ కడిపికొండలో 175 Yds (35X45) East Plots Two Side 40' Road. 8328229045.

Commercial Lands అమ్మకానికి కలవు హంటర్ రోడ్డులో 1080, 400, 2000 గజాలు. REC Second Gate ఎదురుగా 500 గజాలు అమ్మకానికి కలవు. 8074589441.

Golden Chance/ సువర్ణావకాశం. Hurry కేవలం రూ. 1,00,000/- కే 121 చ.గ. ప్లాట్. Limited Plots & Marketing persons M/F ఫ్రెష్/ Expr. కావలెను. ఫ్రీ సైట్ విజిట్ ✆ 9550494884, 7093728072.

భట్టుపల్లి (గ్రా), కాజీపేట్ (M), కేంద్రీయ విద్యాలయం స్కూల్ వెనుక Pl.No. 3, 4, 5, 900 చ॥గ॥ W/Fతో క్లియర్ టైటిల్‌తో అమ్మబడును. 9440505088, 9052725531.

భీమారం చింతగట్టు కాలనీలో N/Fతో Pl.No. 11, LRS కలిగియున్న 60X40 (266) చ॥గ॥ ప్లాట్ అమ్మబడును. ✆ 9440505088, 9052725531.

Vidyanagar Township, KUDA Layout, D.P.No: 30/04, Madikonda, Hyd Hwy, P.No.87, E/F, 40' Road, 300 Yds, 22K/Yd. Cell: 9440580150.

ఏటూరునాగారం, తాళ్ళగడ్డ వెనుక 50 ఫీట్స్ రోడ్డు ప్రక్కన, పడమర ముఖం 48X90 పొడవు, వెడల్పు 4 గుంటల స్థలం అమ్మకానికి కలదు. Cell: 9666181182.

Plot for Sale 75 గజాల కాళీ స్థలం అమ్మబడును, కరీమాబాద్. సంప్రదించండి ✆ 7396293802, 7093533579.

హంటర్‌రోడ్డు మెయిన్ రోడ్డుకు గ్రీన్‌వుడ్ స్కూల్ ఎదురుగా నార్త్ ఈస్ట్ రోడ్డు గల 252 గ॥లు with Shed తో సహా అమ్మబడును. సంప్ర॥ 9866335671.

మడికొండ Opp: కెనరా బ్యాంక్ శ్రీసాయి ఆర్చిడ్ కాలనీ ప్రక్కన (160, 180 & 200) S.Yds East/ West/ North ఫేసింగ్ కలిగిన లే అవుట్ అప్రూవ్డ్ ప్లాట్ అమ్మబడును ఇంటి ప్లాట్లు ఇండ్ల మధ్యలో కలవు. 9985349526, 9250219250.

Hyd హైవే ఫేసింగ్ చిన్నపెండ్యాల LP Resort ప్రక్కన (W) 200' ఫీట్ల రోడ్డు (N) 50' ఫీట్ల రోడ్డు కలిగిన (103'X150') 1700 Sq.Yards ప్లాటు అమ్మబడును. Cont: 9985349526, 9250219250.

కోమల్ల టోల్‌గేట్ దగ్గర Wgl to Hyd NH-163కి 2వ బిట్, జనగాం, యాదగిరి గుట్టలలో DTCP వెంచర్‌లలో అతి తక్కువ ధరకే ప్లాట్లు అమ్మబడును స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 9573735007.

300 Sq.Yds North Facing Open Plot No.1, Sy. 525 with Compound Wall is for Sale at Backside of Lakshmi Township, Desaipet Warangal LRS Applied. Contact Owner: 8333010737.

వడ్డేపల్లి ఏరియా Yasmin Bed కాలేజీ గేట్ ఎదురుగావున్నా 222 Sq.Yd (W) and నిరూప్‌నగర్‌లో 200 Sq.Yd (E) ఓపెన్ ప్లాట్ అమ్మకానికి వుంది. Cont: 9030525230.

COMMERCIAL SPACE FOR SALE

Commercial Plots with compound wall for sale at Vijayawada NH 65 at Paritala and very close to ORR, contact: 9666857374

Commercial ప్లాట్ సేల్ 392 చ॥గ॥ 82 పొడవు X 43 రోడ్ సైడ్, సెంట్రల్ బ్యాంక్ ప్రక్కన బాలసముద్రం Opp: పార్క్ Bank సైడ్ పార్క్. నో బ్రోకర్స్. సంప్ర॥ 9866455449, 9849071388.

PROPERTY FOR SALE

Industrial Land for Sale at IDA Rampur 5569 Sq.Mts Land Including Shed, Office Room, Store Room, Workers Shed, Power 99HP. Cont: 7036245522.

TO LET

New Bldg 3BHK 2 Flats with Parking Lift at HB Colony Beside Collectorate, Subedari. Ph.No. 9701763617.

Beside Collectorate Subedari 2BHK Indpt Quarter H.No. 1-7-490 is for Rent with all facilities. ✆ 9701763617.

COMMERCIAL

నక్కలగుట్ట మేన్‌రోడ్డు Prime Locationలో Furnished Office Available for Rent/ Lease. Cont: 9866076441.

Wgl- దేశాయిపేట్‌రోడ్ KR గార్డెన్ ఎదురుగా 2300 Sft కమర్షియల్ 1st ఫ్లోర్ బ్యాంక్, ఆఫీసు & షాపులకు కిరాయికి ఇవ్వబడును. సంప్ర॥ 9866055389.

మేన్‌రోడ్డుకు 2వ బిట్, Opp: D-Mart అదాలత్ గంపా రవీందర్ షాపు వెనుక 1 Shutter కిరాయికి ఇవ్వబడును. ✆ 9849159933. జిరాక్స్, పాన్ షాపు, పిండి గిర్ని, బేకరికి అనుకూలం.

23 Rooms with Attached Toilets (3 Floors) Ladies Hostelకు, Rentకు ఇవ్వబడును. 80 Feet Road (Autonagar Road, Wgl). Call: 9247452756.

Hnk నక్కలగుట్ట కాళోజి సెంటర్‌లో రన్నింగ్‌ఈ కండీషన్‌లో గల హోటల్ పూర్తి ఫర్నిచర్‌తో సహా హోటల్స్‌కు/ షోరూమ్స్/ గోదాంలకు/ వైన్స్‌కు/ ఆఫీసులకు కిరాయికి/ లీజుకు ఇవ్వబడును. సంప్ర. 9949583500.

Wgl, నర్సంపేట మేన్‌రోడ్‌కు రెండవ బిట్టు 1,760 Sft గల గ్రౌండ్‌ఫ్లోర్, గోదాము, చిట్‌ఫండ్, ఫైనాన్స్ మరియు ఆఫీసులకు & 2nd ఫ్లోర్‌లో 1 BHK ఇల్లు కిరాయి ఇవ్వబడును. సెల్ నెం. 8790050047.

JOBS

GMS Legal Associates, Jobs: B.Com Graduates, ★ Personal Assts. (SSC/ Inter), ★Cooks (Women), ★ Drivers. Cont: 7780496978.

Labour required for stalls work training provide with stay & food salary 12k, salary will increase after training. Ph:7013215571

Req. Field Verification Executives, Freshers & Exp. Q: Inter/ Graduate 2 Wheeler & DL must, Vacancy in Hyd & Telangana all Areas. 7207301666, 7013669384, 8688958598.

Urgent requirement for Sales Manager - Exp: 5 Years and Executives - Exp: 2 Years in Marketing and Sales to promote Educational products and services to schools. (preferably education). Location: Karimnagar, Nizamabad, warangal, Khammam and Hyderabad. Ph: 9177244424/ 9502842233 hr@scolaire.in

USలో నానిగా వర్క్ చేయుటకు US Visa కలిగి, వెంటనే బయలుదేరుటకు సిద్ధముగా ఉన్న 55 సం॥ లోపు ఆడవారు కావలెను. ✆ 90308 24898.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం Hyd, VJA బ్రాంచిల కొరకు 10th ఆపైన చదివిన 20-50 సం॥ల స్త్రీ/పు టెలికాలర్స్, కస్టమర్ కేర్ సూపర్‌వైజర్లు, అడ్మిన్లు, మేనేజర్లు, అకౌంటెంట్లు, బైక్ మెకానిక్‌లు కావలెను. భో+వ+ మంచి జీతం. 9441381122, 9440841122.

ప్రముఖ ISO సర్టిఫికెట్ గల కంపెనీలో పనిచేయుటకు మేనేజర్స్, జనరల్ మేనేజర్స్ స్త్రీ/ పు కావలెను. ప్రతి నెల లక్ష ఇన్‌కం VRS రిటైర్మెంట్ వారికి కూడా ప్రాధాన్యత. సం॥ 9866137009.

ఫైర్ వర్క్స్ షాప్‌లలో పనిచేయుటకు హెల్పర్స్, లేబర్స్ & బాయ్స్ కావలెను. **₹700/- ఇవ్వబడును.** @ హైదరాబాద్ ★ ఉచిత వసతి. 8985612927/ 8688965665.

ఇన్సూరెన్స్ అడ్వయిజర్‌గా ఫ్రీ టైమ్‌లో వర్క్ చేస్తూ నెలకు Rs.50,000/- ఆదాయం పొందండి. రిటైర్డ్ ఉద్యోగులు, నిరుద్యోగులు, వ్యాపారస్తులు, గృహిణులకు అవకాశం. ట్రైనింగ్ & సపోర్టు ఇవ్వబడును. కాల్: 9063020149.

మడికొండ (ధర్మసాగర్) దగ్గరలో ఉన్న పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు మంచి ఉత్సాహవంతులైన వర్కర్స్ కావలెను. ✆ 8247771016, 8247771525.

హైదరాబాద్‌లో 1 year బేబిని చూసుకోవడానికి & ఇంటిపనులకు Female మెయిడ్ కావలెను. Free ఫుడ్ & వసతి ఇవ్వబడును. ✆ 9441270016.

శ్రీనివాస హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పురుషులు/ నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. Hyd. లో. ✆ 6301330889, 6300799407.

ఆఫీస్ బాయ్స్ -5 గురు, జీతం: 10,000/- మరియు డ్రైవర్ -1 ఫోర్‌వీలర్ మారుతి Omini, జీతం: 13,000/- హన్మకొండ ఏరియాలో పనిచేయుటకు అర్జంట్‌గా కావలెను. సంప్ర॥ 9550824015, 8790540992.

లత వెంకట్ ఆర్థో & జనరల్ కేర్ హాస్పిటల్ కాజీపేట్‌లో పనిచేయుటకు అనుభవము కలిగిన రిసెప్షనిస్ట్, ఫార్మాసిస్ట్, ఎక్స్‌రే, ల్యాబ్ టెక్నీషియన్, ANM/GNM మరియు ఆయాలు కావలెను. సెల్: 9849091006, 9440586526.

కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవడానికి స్త్రీ/పు॥ ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీః 15-40 వేలు. ఫ్రీ రూమ్ + భో॥ Hyd. ✆ 7995984445.

Wanted M.Sc (Nursing) and B.Sc (Nursing) Faculty and Full Time Warden (Female) to Work in Rohini College of Nursing, Attractive Salary. Cell: 9390100859, 7330976054.

Wanted Sales Executives and Trainers for Hanamkonda & Jangaon Location for Viswam School labs-18+Years leading Edutech Company looking for sales Executives. Freshers/ Experienced can apply, Any Graduation Two Wheeler is must. Interested Call ✆ 9160023498.

దుర్గ శ్రీనివాస హోంకేర్ సర్వీస్ TS & AP మంచానున్న వృద్ధులు, పేషెంట్లను బేబీకేర్ ఇంటి/వంట పనులు చేయుటకు స్త్రీ/పు కావలెను. భోజనం+ వసతి ఫ్రీ. ✆ 9032356177, 9492623246.

హైదరాబాద్‌లో ఇంట్లో ఉండి, ఇంటి పని, వంట పని చేయుటకు ఒక ఆడమనిషి కావలెను. వసతి, భోజనము కల్పించబడును. ✆ 9866974345.

ఫీల్డ్ సర్వీస్ టెక్నీషియన్ (డీజిల్ మెకానిక్) for Ashok Leyland జనరేటర్స్ అర్హత: డిప్లొమా/ ఐటిఐ/ బీటెక్ మెకానికల్. జెనెసిస్ పవరోనిక్స్ ఇండియా ప్రై.లి. ఫోన్: 9502186543, 9391008543

మా వస్తువులను సేల్స్ చేయుటకు 30 సం. లోపు యువతీ యువకులు కావలెను. ఆకర్షణీయమైన ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. స్టూడెంట్స్‌కు పార్ట్‌టైం అవకాశం కలదు. వివరాలకు 9346675764.

వరంగల్, MGM హాస్పిటల్ ఎదురుగా సారిసెంటర్‌లో పనిచేయుటకు లేడిస్ టైలర్ కావలెను. ✆ 8520836126, 9948718045.

1) లారీ డ్రైవర్, 2) DCM డ్రైవర్ మరియు 3) దోస్త్ వాహనం నడుపుటకు డ్రైవర్స్ కావలెను. అనుభవం డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వరంగల్ డ్రైవర్స్ కావలెను. 9347721472.

డ్రైవర్ కం కేర్‌టేకర్ వెంటనే కావలెను. ఆకర్షణీయమైన జీతంతో పాటు భోజన వసతి కల్పించబడును. సెల్: 9866212474.

కాంట్రాక్టర్ వద్ద రైల్వే & పెట్రోల్ పంప్ నందు సివిల్ వర్క్‌చేయుటకు సైట్ ఇంజనీర్ & సూపర్ వైజర్ కావలెను. Q: B.Tech Civil & Degree, Diploma (1 సం॥ Exp.) వర్క్ Place TG & AP. ✆ 9989606333, 9491474143.

Part Time/ Full Time Engineer/ Designer with Skills in 3D Views Designing, Rendering Can Work on AutoCAD, Sketchup & Other Tools. 8639040340.

స్టేషన్ ఘన్‌పూర్ జఫర్‌గడ్డ మండలంలో 3 ఎకరాల వ్యవసాయ భూమి నేచురల్ ఫార్మింగ్ చేయుటకు (1) పొలంను చూసుకొనుటకు వాచ్‌మెన్ కావలెను. ✆ 9390491068.

అడవి రంగాపురం నర్సంపేట 2 1/2 ఎ॥రాల వ్యవసాయ భూమి నేచురల్ ఫారమింగ్ చేయుటకు ఒకరు పొలమును చూసుకొనుటకు వాచ్‌మెన్ కావలెను. ✆ 9390491068.

Hnk మెడికల్స్ & సర్జికల్స్‌లో పనిచేయుటకు Exp. Pharmacist కావలెను. Pharmacist Working Partner కావలెను. 9849009634.

శ్రీదేవి హాస్పిటల్‌లో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ (M/F), ANM/ GNM సిస్టర్స్, ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్స్, ఆయాలు కావలెను. # శ్రీదేవి హాస్పిటల్, MS రెడ్డి కాంప్లెక్స్ వెనుక కాకాజీ కాలనీ, HNK. సెల్: 8985985588.

ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్‌లో కంప్యూటర్ ఆపరేటర్స్, ల్యాబ్ టెక్నీషియన్, పేషంట్ కేర్, రికార్డు అసిస్టెంట్ కావలెను. Ph: 6309642649, 7396247557.

హన్మకొండ పట్టణములోని భీమారములో నడుస్తున్న ప్రముఖ డిగ్రీ కాలేజ్ హాస్టల్‌లో వంట చేయుటకు అనుభవము కలిగిన వంట మనిషి కావలెను. భార్యభర్తలకు ప్రాధాన్యత. సంప్ర॥ 9553398883.

నక్కలగుట్ట పోచం మైదాన్‌లో ఎలక్ట్రానిక్ షోరూం కొరకు హెల్పర్స్ & ఆఫీస్ బాయ్స్ కావలెను. 9గం॥ డ్యూటీ 4 w/o ESI+PF+జీతం సంప్ర: 9032153413

ప్రముఖ హాస్పిటల్ నందు డ్రైవింగ్ చేయుటకు డ్రైవర్ కావలెను. వెంకటేశ్వర పిల్లల హాస్పిటల్, M.G.M. దగ్గర, వరంగల్. 9182597125, 9949195958.

Wanted Experienced Fast Typing Software Lady, System Operator for Data Entry/ Online Office works. Cont: Surya Power Systems, Chowrasta, Hanumakonda. Cell: 9849211595.

ఓల్డేజ్ హోమ్‌లో పనిచేయుటకు స్త్రీలు ఆయాలు, వంటమనిషి 24 గ, హోమ్‌లో ఉండి పనిచేయుటకు కావలెను. కొత్తపేట్, Hyd. 9177778621.

FACULTY/ TEACHERS

KBS Rudragudem Wanted Teachers for 4th & 5th Class English & Telugu, 9th & 10th Phy.Science. ✆ 9177995833, 9951132266.

Wanted Biology Teacher: Ansar High School, Beside Waddepally Filterbed, Hanamkonda. Walk in Interview Date: 21-10-2024, Time: 10.30am-01.00pm. ✆ 6281680656, 6303038900.

Wanted Primary Female Teachers to Teach (I to V) Telugu & Social and Wanted Male Warden. Good Salary for Fluent English. Elohim School, Kommala (V), Wgl. 9390112329, 7702026999.

Wanted Lady Incharge/ Principal and Maths, English, Science for 1st to 7th. Masster High School, Fort Warangal. 8790720106.

SECURITY GUARDS

హనుమకొండ, వరంగల్ లోకల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సూపర్‌వైజర్స్ అర్జెంటుగా కావలెను. జీతం: 12,000 - 14,000/-.8 గం, 12 గం. Ph: 8686688863

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రతిభ చాటారు.. బహుమతులు సాధించారు



జనగామ నెహ్రూ పార్కు సెయింట్‌మేరీస్ హైస్కూల్లో వ్యాసరచన పోటీలో పాల్గొన్న విద్యార్థులు



విజేతలకు బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపల్ శ్రీధర్‌రెడ్డి

జనగామ, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు వివిధ అంశాల్లో ప్రతిభా పాటవ పోటీలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలోని నెహ్రూపార్కు సెయింట్ మేరీస్ హైస్కూల్లో శనివారం 8, 9, 10 తరగతుల విద్యార్థులకు 'అంతర్జాల వినియోగం, అనుకూల, ప్రతికూలతలు, విద్యార్థులపై సామాజిక మాధ్యమం ప్రభావం' అనే అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఎం.బిందు కృతిక (పదో తరగతి) ప్రథమ, జి.సింధు శరణ్య (8వ తరగతి) ద్వితీయ, డి.దేవ (తొమ్మిదో తరగతి) తృతీయ బహుమతులు గెలుపొందారు. ప్రిన్సిపల్ బి. శ్రీధర్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. పోటీలో పాల్గొన్న వారిని గణిత్, ఉపాధ్యాయులు అభినందించారు. 'ఈనాడు' ఈవెంట్స్ సమన్వయకర్త మసురం ప్రసాద్ పాల్గొన్నారు.



జనగామలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో..



విజేతలతో ప్రధానాచార్యులు పి.శ్రీనివాసరావు, నాగేంద్ర

సృజనకు పదును

జనగామ, న్యూస్‌టుడే: విద్యార్థులు తరగతి గదులకు, పుస్తకాలకు పరిమితం కాకుండా వారిలోని అంతర్గత ప్రతిభా సామర్థ్యాలను గుర్తించి, వెన్నుతట్టి ప్రోత్సహించేందుకు 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా స్థానిక తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం విద్యార్థులకు 'అంతర్జాల వినియోగం, అనుకూలతలు, ప్రతికూలతలు, 'విద్యార్థులపై సామాజిక మాధ్యమం ప్రభావం' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 8, 9, 10 తరగతి విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. పి. ఉదయ్ (పదో తరగతి) ప్రథమ, ఎం.సాత్విక్ (తొమ్మిదో తరగతి) ద్వితీయ, వి.సాయికుమార్(పదో తరగతి) తృతీయ బహుమతి గెలిచారు. ప్రధానాచార్యులు పి.శ్రీనివాసరావు, జి.నాగేంద్ర చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. పోటీలో పాల్గొన్న వారిని, విజేతలను ఉపాధ్యాయులు వేణుమాధవ్ తదితరులు అభినందించారు. 'ఈనాడు' ఈవెంట్స్ సమన్వయకర్త మసురం ప్రసాద్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

జనగామ: 80085 74872
జనగామ అర్బన్: 80749 20132
పాలకుర్తి: 98663 66702
స్టేషన్‌ఘన్‌పూర్: 90521 83243
జఫర్‌గఢ్: 98662 50618
(10 AM TO 1 PM)

తాగునీటి పైపులైన్‌కు మరమ్మతు

స్పందనకు వందనం

రఘునాథపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని శ్రీమన్నారాయణపురం ప్రాథమిక పాఠశాల సమీపంలోని తాగునీటి పైపు లైన్ లీకేజీ అవుతోంది. నీరు కలుషితం కావడంతో స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా'కు వివరించగా సమస్యను 'న్యూస్‌టుడే' పంచాయతీ కార్యదర్శి కిరణ్ దృష్టికి తీసుకెళ్లగా శనివారం ఆయన సిబ్బందితో మరమ్మతు చేయించారు.

మట్టి తొలగింపు

జనగామ: స్థానిక 26 వార్డులో రహదారి మరమ్మతులో భాగంగా వేసిన మట్టి కుప్పలు తెగి, ఎర్రమట్టి రోడ్డుపై పేరుకుపోయి వర్షాలకు బురదమయంగా మారింది. రోడ్డుపై మట్టిని తొలగించాలని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా'కు వివరించారు. మున్సిపల్ ఎంత స్పందించి శుభ్రం చేయించారు.

ఇందిరమ్మ కమిటీలో అవకాశం కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కనకారెడ్డి

జనగామ టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలులోకి తీసుకువస్తున్న ఇందిరమ్మ కమిటీలు పారదర్శకంగా ఉండేందుకు అన్ని పార్టీల ప్రతినిధులను భాగస్వాములను చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి కోరారు. పట్టణంలోని ఐదో వార్డు పరిధిలోని ఏసిరెడ్డినగర్‌లో కల్యాణి, లలిత అధ్యక్షతన శనివారం జరిగిన మహాసభలో తొలుత కనకారెడ్డి జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వం సొంత పార్టీ వారినే కమిటీల్లో నియమించడం శోచనీయమన్నారు. ఇలాంటి చర్యలతో ప్రజాపాలన సాధ్యం కాదని గుర్తించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రాపర్తి రాజు, ఇర్రి అహల్య, బొట్ల శేఖర్, బూడిద గోపి, జోగు ప్రకాష్, విజేందర్, ఉపేందర్, శ్రావణ్, మల్లయ్య, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన జిల్లాస్థాయి క్రీడోత్సవాలు



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డీఈవో రాము

జనగామ, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్జీఎఫ్) ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన పాఠశాలల జిల్లా స్థాయి క్రీడోత్సవాలు ముగిశాయి. శనివారం స్థానిక ధర్మకంచ మినీ స్టేడియంలో బాలికల విభాగం పోటీలు జరిగాయి. విజేత జట్లకు జిల్లా విద్యాధికారి రాము ప్రశంసా పత్రాలను అందజేశారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. ఖోఖో అండర్- 14 విభాగంలో ప్రథమ పాలకుర్తి, ద్వితీయ చిల్పూరు, అండర్- 17 విభాగంలో కొడకండ్ల ప్రథమ, జఫర్‌గఢ్ ద్వితీయ, వాలీబాల్ అండర్- 14 విభాగంలో పాలకుర్తి, లింగాలఘన్‌పూర్ ప్రథమ, ద్వితీయ, 17 లో- పాలకుర్తి, నర్మెట్ట ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. కబడ్డీ-14లో పాలకుర్తి, చిల్పూరు ప్రథమ, ద్వితీయ, 17 ఏళ్ల విభాగంలో జనగామ జట్టు ప్రథమ, పాలకుర్తి ద్వితీయ స్థానంలో నిలిచాయి. కార్యక్రమంలో పీఈటీలు, పీడీలు-గోర్సింగ్, హన్మంతరావు, అశోక్, వినోద్, కిరణ్, నాగరాజు, మనోహర్, కొండ రవి, సైదులు, రాజు, క్రీడల కార్యదర్శి ఆడెపు శ్రీనివాస్, బుర్ర రమేశ్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బతుకమ్మకుంటలో డ్రైవింగ్ శిక్షణ నిషేధం

జనగామ టౌన్, న్యూస్‌టుడే: పట్టణంలోని బతుకమ్మకుంటలో శుక్రవారం కారు దూసుకెళ్లిన సంఘటనపై విచారణ చేపట్టిన పట్టణ సీఐ దామోదర్‌రెడ్డి శనివారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతూ.. ఇక నుంచి బతుకమ్మకుంటలో డ్రైవింగ్ శిక్షణకు అవకాశం లేదన్నారు. ఎవరైనా ఆ ప్రాంతానికి వస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అలాగే కుంటలో బట్టలు ఉతకడం, ఈత కొట్టడం చేయరాదని సూచించారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

బచ్చన్నపేట, న్యూస్‌టుడే: మండలంలోని కొన్నె ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి దిలీప్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు బాలకిషన్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17న జనగామ జిల్లా కేంద్రంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచారు. వరంగల్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆయన వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఉపాధ్యాయులు అభినందించారు.

రాష్ట్ర కిసాన్‌సెల్ ఉపాధ్యక్షుడి హఠాన్మరణం

రఘునాథపల్లి, న్యూస్‌టుడే: కాంగ్రెస్ అనుబంధ రాష్ట్ర కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు, ఇబ్రహీంపురం గ్రామానికి చెందిన లింగాల సుభాష్ చందర్ రెడ్డి(62) శనివారం హఠాన్మరణం చెందారు. కొంతకాలంగా వరంగల్‌లో నివాసం ఉంటున్న ఆయన ఇటీవల హైదరాబాద్‌లోని తన కుమారుడి ఇంటికి వెళ్లాడు. కుటుంబ సభ్యులు ఆలయానికి వెళ్లిన సమయంలో ఇంట్లో ఒంటరిగా ఉన్న ఆయన ఒక్కసారిగా కుప్పకూలి మృతి చెందారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులున్నారు. సుభాష్ చందర్‌రెడ్డి గతంలో నిడిగొండ పీఏసీఎస్ డైరెక్టర్‌గా, సాగునీటి సంఘం ఛైర్మన్‌గా విధులు నిర్వహించారు. ఆయన మృతి పట్ల కాంగ్రెస్ శ్రేణులు, వివిధ పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. అంత్యక్రియలు ఆదివారం స్వగ్రామంలో నిర్వహించనున్నట్లు ఆయన సోదరుడు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీశ్ చందర్ రెడ్డి తెలిపారు.

వరుస మరణాలతో కాలనీవాసుల ఆందోళన


స్టేషన్‌ఘన్‌పూర్, న్యూస్‌టుడే: డివిజన్ కేంద్రంలోని తిరుమలనాథ స్వామి కాలనీలో నెల వ్యవధిలోనే ఎనిమిది మంది మృతి చెందడంతో కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. వీధిలో 15 ఏళ్లుగా నిరుపయోగంగా ఉంటున్న గృహమే ఇందుకు కారణమని భావిస్తున్నారు.. ఓ వ్యక్తి ఆ ఇంటిని వదిలి వెళ్లిపోగా... పాడుబడిన గృహంగా మారింది. ఇటీవల మరణాలకు ఆ ఇల్లే కారణమని గ్రామస్థులు భావిస్తూ.. శుక్రవారం సాయంత్రం దాదాపు 20 మంది వరకు ఆ ఇంట్లోకి వెళ్లి చూడగా క్షుద్రపూజలు చేసిన ఆనవాళ్లు కనిపించాయి. భయాందోళనకు గురైన వారు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు చేరుకొని పరిశీలించి అలాంటిదేమి లేదని.. కాలనీవాసులు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, ఇలాంటివి నమ్మవద్దని సూచించి వెళ్లారు. కాలనీవాసులు మళ్లీ శనివారం ఉదయం సీఐ వేణును సంప్రదించి సమస్యను వివరించగా ఆయన ఇంటి యజమానిని పిలిపించి ఇంటిని శుభ్రం చేయాలని ఆదేశించారు. కాలనీవాసులు కీడుగా భావించి వచ్చే బుధవారం అందరూ వనభోజనాలకు వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం.

రైతులకు ఇబ్బందులు రావొద్దు..

లింగాలఘనపురం, న్యూస్‌టుడే: పత్తి ఉత్పత్తులను మిల్లులకు తెచ్చే రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా పాలనాధికారి రిజ్వాన్ బాషా కోరారు. నెల్లుట్లలో రామలింగ పత్తిమిల్లును శనివారం సందర్శించారు. మార్కెటింగ్ అధికారులు, మిల్లు నిర్వాహకుల నుంచి వివరాలను ఆరా తీశారు. తూకం యంత్రాలలో తేడా రావొద్దని చెప్పారు. రైతుల ఆధార్ నంబర్, బ్యాంకు ఖాతాను తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. వారితో మార్కెట్ శాఖ అధికారులు శ్రీనివాస్, సీసీఐ అధికారి నర్సిరెడ్డి, మండల వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు ఉన్నారు.

గోడు పట్టించుకోక.. వేదన చెప్పుకోనివ్వక...!!

చర్చనీయాంశమవుతున్న పోలీసుల తీరు



–జనగామ టౌన్, న్యూస్‌టుడే:

పాలకుర్తి మండలం మేకలతండాకు చెందిన లకావత్ శ్రీను పాలకుర్తి పోలీస్‌స్టేషన్‌లోనే ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన సంచలనం సృష్టించింది. శ్రీను మృతికి పోలీసుల నిర్లక్ష్యమే కారణమంటూ కుటుంబ సభ్యులు.. గిరిజన సంఘాల నాయకులు పాలకుర్తి పోలీస్ స్టేషన్ ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించాయి.

ఏడాదిన్నర కిందట బచ్చన్నపేట మండలంలో విశ్రాంత ఎంపీడీవో హత్యోదంతంలో అప్పటి నర్మెట్ట సీఐ, బచ్చన్నపేట ఎస్సైలపై బాధిత కుటుంబాలు పెద్ద ఎత్తున ఆరోపణలు చేశారు. ఎంపీడీవో అదృశ్యంపై సరైన సమయంలో స్పందించకపోవడం... అదే మండలంలో మరో మహిళ అనుమానాస్పద మృతిపైనా ఎఫ్ఐఆర్ సరిగ్గా చేయలేదనే విమర్శలు రావడంతో విచారణ చేసిన అధికారులు సీఐ, ఎస్సైలను సస్పెండ్ చేశారు..

పై రెండు సంఘటనలూ పోలీసుల నిర్లక్ష్యాన్ని తెలియజేస్తున్నాయి. ఇటీవల కాలంలోనూ పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదుల విషయంలో పోలీసు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. బాధితుల సమస్యలు వినకపోవడం, విచారణలో నిర్లిప్తత, ఎఫ్ఐఆర్ నమోదులో ఆసక్తి చూపకపోవడంతో సమస్యలు ఎదురవుతున్నాయి. కేసు ఏదైనప్పటికీ బాధితులతో సక్రమంగా మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకుంటే పాలకుర్తి వంటి ఘటనలు వెలుగు చూడవు.

అసలు కేసులు వదిలి.. పక్కదారులు పడుతూ..

పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులు సంపాదన వచ్చే భూవివాదాలు.. ప్లాట్ల పంచాయితీలపైనే దృష్టి సారిస్తున్నారు. ఇసుక దందా, రాయితీ బియ్యం అక్రమ రవాణా, గుట్కాల విక్రయాల్లో సైతం వారి ప్రమేయం ఉందనే ఆరోపణలు వస్తున్నాయి. జిల్లా పరిధిలో ఎక్కువగా భూతగాదాల కేసులే వస్తున్నాయి. 'భూతగాదా కేసులు ఇక్కడ పరిష్కరించబడవు..' అంటూ ప్రతి ఠాణాలో బోర్డులు కనిపిస్తున్నా ఆచరణలో మాత్రం భిన్నంగా జరుగుతోంది.

మితిమీరిన రాజకీయ జోక్యం..

పలు ఠాణాలకు వచ్చే ఫిర్యాదుల్లో ఆ ప్రాంతానికి చెందిన 'ముఖ్య ప్రజాప్రతినిధులు'.. నియోజకవర్గ, మండల స్థాయి ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకోవడం పోలీస్ అధికారులకు సంకటంగా మారుతోంది. ఏ పార్టీ అధికారంలో ఉంటే సదరు పార్టీకి చెందిన ప్రజాప్రతినిధుల నుంచి సిఫార్సు లేఖలతో ఠాణాల్లో పోస్టింగ్‌లు తెచ్చుకోవడం ఆనవాయితీగా మారింది. పాలకుర్తి ఠాణాలో ఆత్మహత్యాయత్నం చేసి చికిత్స పొందుతూ మృతి చెందిన శ్రీను కేసులో కూడా ఫిర్యాదుదారుల్లో ఒకరి వైపు 'ముఖ్య ప్రజాప్రతినిధి' వర్గం నాయకులు పోలీసులపై ఒత్తిడి తెచ్చారనే ప్రచారం జరుగుతోంది.

పిచ్చి మొక్కల తొలగింపు

ఈనాడు కథనానికి స్పందన



రఘునాథపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని ఖిలాషాపురంలో విద్యుత్తు నియంత్రిక చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి ప్రమాదకరంగా ఉంది. ఈ నేపథ్యంలో ఈ నెల 19న 'పొంచి ఉన్న ముప్పు' శీర్షికతో 'ఈనాడు'లో ప్రచురితమైన కథనంపై ఖిలాషాపురం ఉపకేంద్రం ఏఈ ఎ.రవీందర్ వెంటనే స్పందించి నియంత్రికకు అలుముకున్న పిచ్చి మొక్కలను తొలగింపచేశారు.

ఉపకార వేతనాలు విడుదల చేయాలని నిరసన



రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

జనగామ టౌన్, న్యూస్‌టుడే: పెండింగ్‌లో ఉన్న వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో జనగామలో శనివారం నిరసన ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ తోట హృతిక్‌సాయి మాట్లాడుతూ.. ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో పేద విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు కార్తీక్, నితీష్, గణేష్, మహేందర్, ఉమర్, దుర్గాప్రసాద్, సాగర్, ప్రేమ్ పాల్గొన్నారు.

రైతులను ఇబ్బందులు పెట్టొద్దు..



నమిలిగొండలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూర్, న్యూస్‌టుడే: కొనుగోలు కేంద్రాలకు ధాన్యం, పత్తి తీసుకువచ్చే రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురిచేయవద్దని ఎమ్మెల్యే కడియం శ్రీహరి నిర్వాహకులకు సూచించారు. స్టేషన్ ఘన్‌పూర్ మండలం నమిలిగొండలో, చిల్పూర్ మండల కేంద్రం లో ధాన్యం కొనుగోలు, రాజవరంలో పత్తి కొనుగోలు కేంద్రాలను శనివారం ప్రారంభించారు. రైతులు అన్ని నిబంధనలు పాటించినా కొనుగోలు కేంద్రాల వారు ఇబ్బంది పెడితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో వెంకన్న, డీఆర్డీవో వసంత, మార్కెట్ ఛైర్మన్ లావణ్య, డీఎం హతీరాం, డీపీఎం రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

రఘునాథపల్లి: నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పార్టీ మారాల్సి వచ్చిందని.. స్వపక్షం, విపక్షాలు అభిప్రాయ బేధాలు మాని అభివృద్ధికి చేయూతనివ్వాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. కంచనపల్లి పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రూపు తగాదాల జోలికి వెళ్లకుండా తనకు తోడ్పాటునివ్వాలని.. లేకపోతే పార్టీకి, అభివృద్ధికి తీవ్ర నష్టం జరుగుతుందని పేర్కొన్నారు.



బొమ్మకూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జఫర్‌గఢ్: ఎన్నికల సమయంలోనే రాజకీయాలని, గెలుపొందిన తర్వాత అభివృద్ధే ఏజెండాగా పనిచేయాలని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. తిమ్మంపేటలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. డీఆర్డీవో వసంత, ఆర్డీవో వెంకన్న, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ లావణ్య, వైస్ ఛైర్మన్ అయిలయ్య, పీఏసీఎస్ ఛైర్మన్ కరుణాకర్‌రావు పాల్గొన్నారు.

నర్మెట్ట: ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, చేర్యాల మార్కెట్ కమిటీ ఛైర్మన్ నల్లనాగుల శ్వేత అన్నారు. ఎమ్మెల్యే, మార్కెట్ కమిటీ ఛైర్మన్, కాంగ్రెస్ నాయకులు సమయానికి రాకపోవడంతో కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ నాయకులు ప్రారంభిస్తామని చెప్పడంతో భారాస, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం జరగడంతో పోలీసులు, నాయకులు సర్ది చెప్పారు.

బచ్చన్నపేట: రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా సకాలంలో రైతుల ఖాతాలో డబ్బు జమ చేయాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కొడవటూర్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చేర్యాల మార్కెట్ ఛైర్‌పర్సన్ నల్లనాగుల శ్వేతతో కలిసి ప్రారంభించారు.

తరిగొప్పుల: వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించడం, రైతుల సమస్యలు పరిష్కారించడంలో పోటీ పడాలి కానీ ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం దగ్గర రాజకీయం చేయడం సరికాదని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అబ్దుల్‌నాగారం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రారంభిస్తారని అధికారులు సమాచారం తెలియజేశారు. ఎమ్మెల్యే ప్రారంభించడానికి ముందే కాంగ్రెస్ నాయకులు, చేర్యాల మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ నల్ల నాగుల శ్వేత ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించేందుకు వెళ్తుండగా భారాస నాయకులు అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ శ్వేత ప్రారంభించి వెళ్లిపోయారు. అనంతరం ఎమ్మెల్యే వచ్చి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దొడ్డురకానికి మద్దతు ధర ఎందుకు చెల్లించడం లేదని విమర్శించారు. పంట రుణాలు, రైతు భరోసా ఎంత మందికి ఇచ్చారని అడిగారు. నేను రాజకీయం చేయడానికి ఇక్కడికి రాలేదని రైతుల సమస్యలు తెలుసుకోవడానికి వచ్చానన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం

మహిళలు ఉపాధిలో రాణించాలి

రఘునాథపల్లి, న్యూస్‌టుడే: గ్రామీణ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చేపడుతున్న ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ అన్నారు. మండలంలోని మాదారంలో శనివారం ఆయన 40 మంది సంఘ సభ్యులకు వెయ్యి పెరటి కోళ్లను పంపిణీ చేశారు. పెరటి కోళ్ల పెంపకంతో తక్కువ పెట్టుబడి, ఎక్కువ ఆదాయం వస్తుందన్నారు. సెర్ప్ క్షేత్రస్థాయి సిబ్బంది మహిళలకు పెరటి కోళ్ల ప్రాధాన్యతను వివరించి యూనిట్లను విస్తృత పరచాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, డీపీఎం కవిత, ఏపీఎం సారయ్య, మాజీ సర్పంచి గుడి రాంరెడ్డి పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి కృషి

చిల్పూర్, న్యూస్‌టుడే: మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని జిల్లా మత్స్యశాఖ అధికారి రణ ప్రతాప్ అన్నారు. మండలంలోని రాజవరం జలాశయంలో శనివారం ప్రభుత్వం పంపిణీ చేసిన ఉచిత చేప పిల్లలను ఆయన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి నూరు శాతం రాయితీపై చేప పిల్లలను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నీల రాజు, కనకరాజు, సదానందం, సారయ్య, రాజు, రాకేష్, వెంకటేష్, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్తు అందించాలి



ఎమ్మెల్యే కడియం శ్రీహరికి మొక్క అందిస్తున్న డీఈ రాంబాబు

స్టేషన్‌ఘన్‌పూర్: స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ పరిధిలో ప్రజలకు విద్యుత్తు సమస్యలు లేకుండా చూడాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎన్పీడీసీఎల్ డీఈ వై. రాంబాబుకు సూచించారు. డివిజన్‌కు నూతనంగా వచ్చిన డీఈ ఎమ్మెల్యేను హనుమకొండలోని తన నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిల్పూర్ మండలం కొండాపూర్‌లో నూతనంగా నిర్మిస్తున్న 33/11 కేవీ విద్యుత్తు ఉపకేంద్రం నిర్మించడానికి ఉన్న అడ్డంకులను తొలగించి ప్రభుత్వ పరంగా సాయం అందించాలని కోరగా సానుకూలంగా స్పందించి.. తక్షణమే పనులు మొదలు పెట్టాలని హామీ ఇచ్చినట్లు డీఈ తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఏడీఈ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

గౌడ సంఘం అధ్యక్షుడి నియామకం

చిల్పూర్: మండలంలోని వెంకటాద్రిపేట గ్రామంలో శనివారం జరిగిన గౌడ సంఘం సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా టి.వి రాజు గౌడ్, ఉపాధ్యక్షుడిగా ఉదయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా రవీందర్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

కల్లుగీత కార్మిక సంఘం వార్షికోత్సవం

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తానేధార్‌పల్లిలో కల్లుగీత కార్మిక సంఘం వార్షికోత్సవం ఆ సంఘం అధ్వర్యంలో నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేజీకేఎస్ మండలాధ్యక్షుడు మాచర్ల రఘురాములు సంఘం జెండా ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎల్లయ్య, మాచర్ల కుమారస్వామి, సుదర్శన్, యాదగిరి, బిక్షపతి, నవీన్, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బుగులు వెంకన్న కల్యాణం

చిల్పూర్: మండల కేంద్రంలోని చిల్పూర్‌గుట్ట శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారి వార కల్యాణ మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కల్యాణాన్ని తిలకించి.. స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



సంజనకు అవార్డు అందజేస్తున్న జిల్లా విద్యాశాఖాధికారి రాము

కొడకండ్ల, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దాగి ఉన్న కళలను వెలికితీసి వారిని ప్రోత్సహించేందుకు విద్యాశాఖ నిర్వహించే కళామహోత్సవ్ పోటీల్లో భాగంగా కొడకండ్ల బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని టి.సంజన రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ దిలీప్‌కుమార్ తెలిపారు. జిల్లాస్థాయి పోటీల్లో భాగంగా శుక్రవారం జనగామలో ముగిసిన కళామహోత్సవ్‌లో సంజన మైమ్ ప్రదర్శనలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా సంజనను ఉపాధ్యాయులు అభినందించారు.

వికలాంగులకు రిజర్వేషన్ కల్పించండి

జనగామ టౌన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలలో వికలాంగులకు 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పీఆర్డీ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిట్ల గణేష్, రాష్ట్ర కమిటీ సభ్యుడు పాముకుంట్ల చందు డిమాండ్ చేశారు. స్థానికంగా రాజ్‌కుమార్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా వికలాంగులకు అమలు చేస్తున్న కార్యక్రమాల్లో అక్రమాలు జరుగుతున్నట్లు తెలిపారు. వికలాంగుల పథకాలను ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఈ నెల 25, 26, 27న హైదరాబాద్‌లో జరిగే ఎన్పీఆర్డీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో నాయకులు రాజేశ్వరి, రమేష్, మహేష్, వెంకటమ్మ, రాజవ్వ, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య శిబిరం ఏర్పాటు



శిబిరంలో వైద్యులు, ట్రస్ట్ ప్రతినిధులు

జనగామ టౌన్, న్యూస్‌టుడే: ప్రజలు గుండె సంబంధిత వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కార్డియో సర్జన్, పద్మశ్రీ అవార్డు పురస్కార గ్రహీత డాక్టర్ ప్రసాదరావు సూచించారు. జనగామ మండలం చంపక్‌హిల్స్ ప్రాంతంలోని మాతృదర్శన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జనవిజ్ఞాన వేదిక సహకారంతో శనివారం గుండె సంబంధిత పరీక్షల ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రసాదరావు మాట్లాడుతూ.. గుండె సంబంధిత సమస్యలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు. ఆరోగ్య శిబిరంలో 100 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. కార్యక్రంలో వైద్యులు కర్నల్ మాచర్ల భిక్షపతి, మాతృదర్శన్ ట్రస్ట్ ప్రతినిధులు వంశీ, ఆరోశ్రీ, చంద్రశేఖర్, జేవీవీ ప్రతినిధులు శ్రీనివాస్‌రావు, చంద్రశేఖర్, శ్రీనాథ్, రవీందర్, ఉమాదేవి, లక్ష్మణ్, చంద్రశేఖర్‌రావు, రవీందర్, పకీర్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదుల సందర్శన

పాలకుర్తి, న్యూస్‌టుడే: పాలకుర్తిలో జరిగిన సంఘటనపై జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఛైర్మన్, సెక్రటరీల ఆదేశాల మేరకు శనివారం డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. లకావత్ శ్రీను కుటుంబ సభ్యులను పరామర్శించారు. డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు మంచాల రవీందర్, శ్రీహరి, జోష్న, పారా లీగల్ వాలంటీర్లు సాయిలు, సుందరయ్య ఉన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

జనగామ టౌన్, న్యూస్‌టుడే: పట్టణంలోని పలు ప్రాంతాల్లో నేడు (ఆదివారం) విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతోందని విద్యుత్తు శాఖ పట్టణ ఏఈ శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ ఉపకేంద్రంలో మరమ్మతుల కారణంగా పట్టణంలోని జ్యోతినగర్, బాలాజీనగర్, హైదరాబాద్ రోడ్డు, సాయినగర్, కురుమవాడ, ఇందిరమ్మ కాలనీ, జీఎంఆర్ కాలనీ, దత్తంరెడ్డి నగర్‌లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

మార్కెట్ కమిటీ పదవి బీసీఏలకు కేటాయించాలి



అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందిస్తున్న నాయకులు

జనగామ, న్యూస్‌టుడే: జనగామ మార్కెట్ ఛైర్మన్ పదవి జీవోను అనుసరించి బీసీఏ వర్గానికి కేటాయించాల్సి ఉండగా నిబంధనను అనుసరించలేదని, పాలకమండలి ఛైర్మన్ నియామక ప్రక్రియను నిలిపివేయాలని సీపీఎం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శనివారం ఈ విషయమై జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, సభ్యులు రాపర్తి రాజు, బూడిది గోపి, ధర్మ భిక్షం పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రికి ఫిర్యాదు చేశామని వివరించారు.